ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.11.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల ను పురస్కరించుకుని ప్రభుత్వం రేపు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

2. దిట్వా తుఫాను శ్రీలంక తీరంలో ప్రభావాన్ని చూపుతోంది. ఇప్పటి వరకు సుమారు 69 మంది మరణించారు. ఆపరేషన్ సాగర్ బంధు పేరుతో భారత్ అత్యవసర సహాయాన్ని శ్రీలంకకు అందిస్తోంది.

3. 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నిన్న ముగిసింది. తొమ్మిది రోజుల పాటు ఈ చలన చిత్రోత్సవం జరిగింది.

4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

**GOVT - ALL PARTY**

సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల ను పురస్కరించుకుని ప్రభుత్వం రేపు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంటులోని ఉభయ సభల రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో , లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు సజావుగా జరిగేలా చూసేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతుంది. డిసెంబర్ 1 నుండి

19 వరకు శీతాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశా ల్లో అనేక ముఖ్యమైన చట్టాల ఆమోదం కోసం చర్చ ను చేపట్టనున్నారు. ఈ సమావేశాలను సజావుగా నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఉభయ సభల కార్యకలాపాల్లో పూర్తిగా పాల్గొని , సహకరించాలని శక్తివంతమైన పార్లమెంటరీ వ్యవస్థను సృష్టించడంలో సహాయపడాలని కిరణ్ రిజీజు అన్ని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

**NSD**

**CYCLONE DITWAH**

దిట్వా తుఫాను శ్రీలంక తీరం లో ప్రభావాన్ని చూపుతోంది. శ్రీలంకలో ఇప్పటి వరకు సుమారు 69 మంది మరణించారు. 34 మంది గల్లంతయ్యారు. వివిధ జిల్లాల్లో 2 లక్షల 19 వేల మంది తుఫాను ప్రభావంలో ఉన్నారు. ఈ తుఫాను నైరుతి బంగాళాఖాతం మీదుగా ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణించి రేపు తెల్లవారుజామున ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు సమీపంలోని నైరుతి బంగాళాఖాతం తీరం చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**IAF- CYCLONE DITWAH**

దిత్వా తుఫాను నేపథ్యంలో ఆపరేషన్ సాగర్ బందూ పేరుతో భారత్ అత్యవసర సహాయాన్ని శ్రీలంకకు అందిస్తోంది. భారత వాయుసేన 21 టన్నుల సహాయ సామాగ్రిని, 80 NDRF సిబ్బందిని, 8 టన్నుల ఇతర సామాగ్రిని కొలంబోకు పంపింది. దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర సహాయం కోసం ఆహార ఉత్పత్తులు పంపింది. ప్రత్యేక విమానాలలో ఔషదాలను పంపించింది.

**NSD**

**CYCLONE DITWAH - CHN**

శ్రీలంకలో తీవ్ర ప్రభావాన్ని చూపిన దిత్వా తుఫాను తమిళనాడు తీరం వైపు కదులుతోంది. ఈ

ఉదయానికి పశ్చిమ శ్రీలంక తీరానికి 80 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై నైఋతి దిశగా గంటకు 7 కిలో మీటర్ల దూరంతో ప్రయాణిస్తు కారైకల్ కు 220 కిలో మీటర్ల ఆగ్నేయ దిశగా పుదుచ్చేరికి 380 కిలో మీటర్ల దూరంలో ఉంది.

**NSD**

## PM-RAIPUR

ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న 60వ అఖిల భారత్ పోలీస్ డైరెక్టర్ జనరల్స్, ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశం నయా రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నిన్న ప్రారంభించారు. అంతర్గత భద్రత, వ్యూహాత్మక విధానాలను రూపకల్పన చేసే దిశగా ఈ కార్యక్రమం జరగనుంది. గడిచిన 11 సంవత్సరాల్లో అతివాదం, ర్యాడికల్, అంతర్గత చొరబాట్లు, డ్రగ్స్ వంటి ఆపరేషన్లలో దేశం పురోగతి సాధించిందని అమిత్ షా అన్నారు. కీలక సమాచార సేకరణలో ఖచ్చితత్వం, లక్ష్యం దిశగా దేశ భద్రత ఉందని ఆయన చెప్పారు. వికసిత్ భారత్ లో పోలీసుల పాత్రపై సమావేశంలో చర్చలు జరుగుతాయి. దేశంలో ప్రతిష్టాత్మక పోలీసులకు, స్టేషన్లకు పతకాలను హోం మంత్రి ప్రదానం చేశారు.

ఈరోజు, రేపు, జరగనున్న ఈ సదస్సు లో వివిధ సమావేశాలకు ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, హోంశాఖ సహాయ మంత్రులు , వివిధ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల నుండి పోలీస్ డైరెక్టర్ జనరల్ కేంద్ర పోలీసు సంస్థల అధిపతులు ఈ సమావేశానికి హాజరవుతారు. "వికసిత్ భారత్, భద్రతా ప్రమాణాలు" అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం సదస్సు జరుగుతోంది.

**NSD**

### VP-VISIT KURUKSHETRA

ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ రేపు కురుక్షేత్రలో పర్యటిస్తారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ NIT కురుక్షేత్రలో జరిగే 20వ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరవుతారు.

అంతర్జాతీయ గీతా మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జరిగే అఖిల భారతీయ దేవస్థానం సమ్మేళనంలో కూడా ఆయన పాల్గొంటారు.

**NSD**

**PUNJAB: ASHWINI VAISHNAV**

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సెమీ కండక్టర్ దేశంగా తయరు కానుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. పంజాబ్ లోని, మొహాలి కేంద్రంగా ఉన్న సెమీ కండక్టర్ శిక్షణ కేంద్రం SCL దీనిలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. మొహాలిలో నిన్న పరన్ ఘాట్ సెమీ కండక్టర్ శిక్షణా కేంద్రాన్ని సెమీ కండక్టర్ ప్రాసెస్ గ్యాలెరిని అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టితో పంజాబ్ లో 4 వేల 5 వందల కోట్ల రూపాయల పెట్టుబడులతో భారతీయ సెమీ కండక్టర్ మిషన్ కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న కేంద్రానికి 100 శాతం అదనంగా ఉత్పత్తి పెంచే విధంగా ఆధునిక, సాంకేతికత పెంపొందిస్తున్నామని అన్నారు.

**బైట్ ... అశ్విని వైష్ణవ్**

**NSD**

**KISHAN REDDY**

వందే భారత్ రైలు పూర్తి స్వదేశీ టెక్నాలజీతో తయారైందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులను పరిశీలించడానికి కిషన్ రెడ్డి వందే భారత్ రైలులో సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ప్రయాణం చేసి , ప్రయాణికులతో మాట్లాడారు. వరంగల్ లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం... మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ లో అభివృద్ధి చేస్తున్న విమానాశ్రయం, రైల్వే కోచ్, వేయి స్తంభాల గుడి, మెగా టెక్స్ టైల్ పార్క్ , స్మార్ట్ సిటీ, ఎలక్ట్రిసిటీ, పనులపై సమీక్ష నిర్వహించేందుకు వందే భారత్ రైలులో వచ్చినట్టు తెలిపారు. త్వరలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు.

**BYTE ... KISHAN REDDY**

**DESK**

**IFFI-CLOSING CEREMONY**

56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నిన్న ముగిసింది. తొమ్మిది రోజుల పాటు ఈ చలన చిత్రోత్సవం జరిగింది. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ , కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ , డైరెక్టర్ శేఖర్ కపూర్ తో కలిసి ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రతిష్టాత్మకమైన గోల్డెన్ పీకాక్ అవార్డ్ , సిల్వర్ పీకాక్ అవార్డ్ ICFT-UNESCO గాంధీ పతకాన్ని చిత్రాలకు ప్రదానం చే శారు. IFFI 2025లో 81 దేశాల నుండి 240 కి పైగా చిత్రాలు ప్రదర్శించారు.

**NSD**

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ప్రతి నెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో ఇది 128 వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్ వర్క్, AIR న్యూస్ వెబ్ సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

## PRASAR BHARTI- FREE DISH

ప్రసార భారతి DD ఫ్రీ డిష్ ప్లాట్‌ఫామ్‌పై ఒక పైలట్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సమాచార , ప్రసార మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దీని ద్వారా కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన MPEG-4 స్ట్రీమ్‌లలో ప్రజాదరణ కలిగిన ప్రాంతీయ భాషా ఛాన ళ్లను ప్రసారం చేయనున్నారు. ప్రజలకు పూర్తిగా అందుబాటులో లేని, ప్రసార ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాల కు ఈ చానళ్లను చేరువ చేసేందుకు ప్రాంతీయ భాషల కార్యక్రమాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ చర్య తీసుకున్నట్లు

మంత్రిత్వ శాఖ తెలిపింది . కన్నడ, తమిళం, తెలుగు, మలయాళం, బంగ్లా, అస్సామీ, ఒడియా భాషలలోని ప్రాంతీయ ఛానె ళ్లకు ప్రస్తుతం వచ్చే ఏడాది మార్చి 31 వరకు స్లాట్‌లు ఉచితంగా కేటాయించబడతాయి.

**NSD**

**BS** **DP-I** **29.11.2025**

**DAY-PM-RAIPUR POLICE MEET**

Prime Minister Narendra Modi is chairing the 60th All India Conference of Directors General and Inspectors General of Police in Chhattisgarh.

The three-day conference began yesterday at the Indian Institute of Management in Nawa Raipur. Union Home Minister Amit Shah inaugurated the conference. He said the conference has been shaped as a portal of solutions to internal security, laying broad principles for strategising and policy making. Mr. Shah said the country has achieved significant progress in the last 11 years in its operations against radicalisation, extremism, insurgency and narcotics.

Addressing the conference, Mr. Shah reiterated the significance of accuracy of intelligence, clarity of objectives, and synergy in action to shield the nation from new age threats. He said the discussions held in this Conference would help in preparing a Roadmap for Policing towards Viksit Bharat.

Union Home Minister also awarded Police Medals for Meritorious Service and trophies to the three best Police Stations in the country. This year, the theme of the conference is Viksit Bharat: Security Dimensions. The deliberations are focusing on developing next-level security frameworks to safeguard citizens against new-age challenges. Detailed discussions are also being held on key national security issues, including Left-Wing Extremism, counter-terrorism, disaster management, women’s safety, and the use of forensic science and artificial intelligence in policing. During the conference, the Prime Minister will also present the President’s Police Medal for Distinguished Service.

The conference is being attended by National Security Adviser Ajit Doval, the Union Minister of State for Home Nityanand Rai, Directors

General of Police from various States and Union Territories, as well as heads of Central Police Organisations.

**<><><>Vikalp Shukla/1048**

**NEELAM MP-I 29.11.2025**

**PUNJAB: ASHWINI VAISHNAV**

Union Minister of Information and Broadcasting and Electronics and Information Technology, Ashwini Vaishnav has said that India would soon become a major Semiconductor Nation in the world and Mohali based Semiconductor Training Lab, SCL would play a major role in it. The Minister who has inaugurated Semiconductor Process Gallery and PARANGAT Semiconductor Training Lab at the SCL in Mohali, yesterday, said that under the Prime Minister's vision of India Semiconductor Mission, this Punjab based facility would be upgraded with Rs. 4500 crore investment.

He said it would be modernized with new tools and other requirements to increase its production 100 times more than the present one. With its upgradation, the SCL would fulfill the strategic, research and students' requirements for chip fabrication.

**(BYTE)**

The Minister asked the Punjab government to provide 25 acre adjoining land to the SCL, Mohali for the upgradation and its long-term growth for the better future of the institution. Clearing the prevailing doubts of SCL employees of privatization of the institution, Mr Vaishnav said that this facility would remain a government and a major Research and Development organization.

<<><> **Rajesh Bali/Jalandhar/ 0657 HRS**

**NEELAM :: SUSHMAA MP-I 29.11.25**

**CYCLONE DITWAH - CHN**

Cyclonic Storm Ditwah is moving towards Coastal Tamilnadu after creating disaster in Srilanka. Presently it is located about 80 km west of Srilankan coast and it is moving northwestwards with a speed of 7 kmph and is nearby 220 km southeast of Karaikal and 380 kms from Puducherry. Ditwah is actively pacing toward the Northern coasts of the State and is at 430 km from South of Chennai. It is very likely to reach over Southwest Bay of Bengal near North Tamilnadu and South Andhra Coasts by early morning tomorrow.

**<><>Joy/Chennai /MAIL/0751 HRS**
**BS DP-I 29-11-2025**

**IAF- CYCLONE DITWAH**

The Indian Air Force carried 21 tonnes of relief material along with over 80 NDRF personnel and eight tonnes of equipment to Colombo. Essential ration and critical supplies have also been delivered to support affected communities in the Cyclone Ditwah affected areas. In the wake of the Cyclone Ditwah, India has launched Operation Sagar Bandhu to bolster relief efforts in Sri Lanka. Under the operation, the Indian Air Force deployed one C-130 and one IL-76 from Hindan Air Base last night.

**<><><>NITIKA/AKSHIT/1024**
**CYCLONE DITWAH**

Sri Lanka continues to battle the escalating impact of Cyclone Ditwah, which remains active over the island. The death toll has climbed to 69, with 34 missing and more than two lakh 19 thousand people affected across multiple districts. It is very likely to reach over Southwest Bay of Bengal near North Tamilnadu and South Andhra Coasts by tomorrow morning.

India has expanded its emergency assistance under Operation Sagar Bandhu. A special aircraft carrying health supplies, received by the Sri Lanka Air Force, arrived early this morning, with another flight due shortly.

**NEELAM::DIVYA MP-I 29.11.2025**
**REV. IFFI- CLOSING WITH (V/C)**

The 56th International Film Festival of India (IFFI) concluded last night with a vibrant awards night at Dr. Shyama Prasand Mukherjee Indoor Stadium in Goa. In his concluding remarks Chief Minister Pramod Sawant said that this edition of IFFI was a combination of a remarkable gathering of creative minds, artistry and brilliance in global collaborations during the past several days, and Goa has witnessed the extraordinary confluence of ideas and cultures. Actors, directors, producers, and creators shared reflections that captured the spirit of global cinema and the festival’s legacy.

**SAIRA/MAIL/GOA/ 0738 HRS**

**BS DP-I 29-11-2025**

**VP-VISIT KURUKSHETRA**

Vice-President C. P. Radhakrishnan will visit Kurukshetra tomorrow. During the visit, Mr Radhakrishnan will attend the 20th Convocation of the National Institute of Technology, Kurukshetra as a Chief Guest. He will also attend the Akhil Bhartiya Devsthanam Sammelan which is being held on the sidelines of the International Gita Mahotsav.

**<><><>AKSHIT/1102**

**PRASAR BHARTI- FREE DISH**

The Ministry of information and broadcast informed that Prasar Bharati is launching a pilot scheme on DD Free Dish platform, to onboard popular regional language channels on newly upgraded MPEG-4 streams. The Ministry said that the initiative is aimed at endeavouring outreach in unrepresented and under- represented areas is driven by a commitment to bridge gaps in access, opportunity, and awareness through promoting regional languages apart from other activities. The Ministry highlighted that initiative prioritises regional channels in Kannada,Tamil, Telugu, Malayalam, Bangla, Assamese and Odiya, especially those currently underrepresented on the platform. Regional news channels will receive preference, and slots will be allotted free of cost till 31 March of next year. Prasar Bharati said the scheme reinforces its commitment to promote regional languages and expand equitable media access across the country.

**<><>ROHAN/2022 HRS**